గౌరవనీయులైన న్యాయమూర్తి శ్రీ సంజయ్ కుమార్

మరియు

గౌరవనీయులైన న్యాయమూర్తి శ్రీ ఎమ్. సీతారామమూర్తి

క్రిమినల్ అప్పీలు నెంబరు.512/2016

## తీర్పు

(గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.ఎమ్.సీతారామమూర్తి ద్వారా)

సి.ఆర్.పి.సి, సెక్షన్ 374(2) క్రింద, ఈ అప్పీలులో,గగనం సమ్మక్క@సమ్మి, అప్పీలుదారు/ఏకైక నిందితుడు, తేది.10-02-2016 నాటి ఎస్.సి.నెం.268/2014లో, విద్యావంతులైన VIII వ అదనపు సెషన్సు జడ్జి, మెదక్ యొక్క తీర్పును సవాలు చేసెను.

2. పైన చెప్పబడిన తీర్పు ద్వారా,VIII అదనపు సెషన్సు జడ్జి, ఐ.పి.సి. సెక్షన్ 302 క్రింద శిక్షింపదగ్గ నేరముపై, అప్పీలుదారు/నిందితుని నేరస్తునిగా కనుకొని, ఆమెను జీవిత ఖైదు శిక్ష విధించెను మరియు రూ.200/-లు జరిమానా,చెల్లించని పక్షములో ఆరు నెలలు సాధారణ జైలు శిక్ష విధించెను.

3. అప్పీలుదారు/నిందితుని ప్రాజ్ఞ న్యాయవాదిని, మరియు ప్రతివాది/రాజ్యము తరపున హాజరైన పబ్లిక్ ప్రాసిక్యూటరుల నివేదనలను వినినాము. రికార్డులోని సాక్ష్య పత్రములను మేము పరిశీలించినాము.

4. అప్పీలు పెండింగులో ఉండగా, అప్పీలుదారు/నిందుతురాలి వయస్సు గురించి దర్యాప్తు నిర్వహించవలెననియు, మరియు ఆరోపించబడి నేరము చేసిన తేది నాటికి చట్టముతో వివాదములో ఉన్న బాల/చిన్నపిల్ల కనుక, న్యాయము యొక్క

ప్రయోజనము కొరకు ఆమెను విడుదల చేయవలెనని అభ్యర్థించుచూ జువనైల్ జస్టిస్, ( కేర్ మరియు ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్) రూల్స్ 2007తో రూల్ 12తో చదువబడు జువనైల్ జస్టిస్ (కేర్ మరియు ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్) ఏక్టు, 2005 సెక్షన్ 7(ఎ) క్రింద, క్రిమినల్.ఎ.ఎమ్.పి.నెంబరు.1123/2016ను వేసెను. పేర్కొన్న అభ్యర్ధనను, వాదించిన ఆధారములలో, వాంగ్మూలమిచ్చిన అప్పీలుదారుని తండ్రి, క్రింది ప్రకారం పేర్కొనెను :

5. అప్పీలుదారు 22-09-1996న జన్మించెను మరియు మెదక్ జిల్లా, ఆందోల్ మండలం, ఇందిరా నగర్ లోని, ఎమ్.పి. ప్రైమరీ స్కూల్ రికార్డులో నమోదైనది. దానికి రుజువుగా, చెప్పబడిన స్కూల్ ప్రధానోపాధ్యాయుడు జారీ చేసిన ఒరిజినల్ ధృవ పత్రమును వేసెను. పేర్కొన్న పత్రములో ఆమె స్కూలు రికార్డులో నమోదు చేసిన ప్రకారం, అప్పీలుదారు/నిందితురాలి పుట్టిన తేది.22-09-1996. ఆరోపిత నేరము చేసిన తేది 22-09-2013. అందువలన, ఆరోపిత నేరము చేసిన తేది నాటికి అప్పీలుదారు మైనరు బాలిక అంతిమంగా, ఆరోపిత నేరము చేసిన నాటికి, అప్పీలు దారుని వయస్సు విషయంలో దర్యాప్తు కోరబడినది. మరియు ఆమెను విడుదల చేయవలెను.

6. ఆరోపించబడిన నేరము చేసిన తేదీన తాను చిల్ల పిల్లననియు అప్పీలుదారు ఈ కోర్టు ముందు క్లెయిమ్ చేసినది మరియూ దానిపై 08-08-2016 దోషిగా పేర్కొనుచూ, ఈ క్రింది ఉత్తర్వును జారీ చేసెను:

> "మహిళల ప్రత్యేక కారాగారము కారాగార పర్యవేక్షాధికారి 29-09-2013న ఆరోపిత నేరము చేసిన తేది నాటికి, ఆమె వయసు నిర్ధారణ కొరకు, ఉస్మానియా జనరల్ హాస్పిటల్, మెడికల్ బోర్డును, పిటిషనరు అప్పీలుదారుని పంపవలెనని ఆదేశించబడెను వయస్సు నిర్ధారణ విషయంలో అర్హుడైన, అభ్యర్థి, వైద్య సంఘంలో ఉండునట్లుగా ఉస్మానియా జనరల్ హాస్పటల్ నిర్ధారించు

కొనవలెననియు మరియు శాస్త్రీయ పద్ధతి ప్రకారం, వయస్సు నిర్ధారణ నిర్ణాయించు పరీక్ష నిర్వహించిన తరువాత, 29-09-2013 నాటికి పిటిషనరు యొక్క వయసును ధృవీకరించుచూ, ఈ కోర్టుకు నివేదిక సమర్పించవలెను. తదుపరి విచారణ తేది నాటికి, ఈ నివేదిక సమర్పించవలెను.

7. ఈ కోర్టు యొక్క ఉత్తర్వులపై స్పందించుచూ, చంచల్ గూడా ప్రత్యేక మహిళా కారాగారం, సుపరిడెంటు తేది 22-08-2016, ఎల్.ఆర్.నెం.ఎస్.పి డబ్ల్యు.హెచ్/ 2202/2016 గల తన లేఖ తో పాటుగా, ఉస్మానియా మెడికల్ కాలేజీ/ ఉస్మానియా జనరల్ హాస్పిటల్, హైదరాబాద్, ఫోరెన్సిక్ మెడిసిన్ డిపార్టుమెంటు, సహాయ ప్రొఫెసర్ యొక్క అభిప్రాయమును ఈ కోర్టుకు సమర్పించెను. పేర్కొన్న లేఖ మరియు అభిప్రాయ, అప్పీలుదారు/నిందితురాలు గర్భవతీయనియు మరియు గర్భధారణ స్థితి 7 నెలలు నిండినట్లు, వెల్లడించును మరియు అందువలన, అప్పీలుదారు/ నిందితురాలు యొక్క వయోనిర్ధారణ పరీక్ష తల్లికి బిడ్డకు ప్రమాదకరం. అందుచేత సహాయ ప్రొఫెసర్ కాన్పు జరిగిన తరువాత, వయో నిర్ధారణ కొరకు పంపవలెనని, సలహా ఇచ్చెను.

8. దానిననుసరించి, ప్రాజ్ఞ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చే అప్పీలుదారు/నిందితురాలు ఆధారపడదాల్చిన స్కూల్ రికార్డు యొక్క వాస్తవికతను కనుగొనుటకు వ్యవధిని కోరెను

9. ప్రత్యేక కారాగారము, పర్యవేక్షణాధికారి, ద్వారా, ప్రాజ్ఞ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కు ఇచ్చిన స్కూల్ రికార్డులో నమోదైన, అప్పీలుదారు/నిందితురాలు యొక్క పుట్టిన తేదికి సంబంధించి, తండ్రి, బలపర్చు ప్రమాణ పత్రములో, చేసిన వాంగ్మూలము సరియైనదని రూఢి పర్చుచున్నది. మెదక్ జిల్లా, ఆందోల్ మండలం ఇందిరా నగర్ ఎమ్.పి.పి. స్కూల్, ప్రధానోపాధ్యాయుడుచే, జారీ చేయబడిన తేది.31-08-

2016, ప్రవేశము నెంబరు.166 గల, అప్పీలుదారు/నిందితురాలి యొక్క, యధార్థ మరియు ప్రవర్తన ధృవ పత్రము, రికార్డులో చేర్చబడినది. చెప్పబడిన ధృవ పత్రములో, స్కూల్ రికార్డు ప్రకారం పుట్టిన తేది.22-09-1966గా పేర్కొనబడినది స్కూల్ రికార్డులో ఉన్న పుట్టిన తేది వివాదంలో లేనందున వలన, అప్పీలుదారు/నిందితురాలి వయస్సు నిర్ణయించు ప్రయోజన కొరకు దానిని సరైనదిగా పరిగణించవచ్చునని మా అభిప్రాయము.

10. ఆరోపిత నేరమునకు పాల్పడినది 29-09-2013 కనుక ఆరోపితనేరమూ పాల్పడిన తేది నాటికి ఆమె బాలిక/మైనరుగా వాదన, నిజమేననునది వెల్లడౌతున్నది. అంశము యొక్క ఈ దృష్టి కోణంలో VIII అదనపు సెషన్సు న్యాయాధిపతి, మెదక్, కోర్టులో ఎస్.సి.నెం.268/2014లో నేరము చేసినట్లు ఆరోపించబడిన అప్పీలుదారు, 2015, జువినైల్ జస్టిస్ (కేర్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్) చట్టం, సెక్షన్ 2(13) యొక్క భావమునకు లోబడిన చట్టముతో, అప్పీలుదారు బాలిక/మైనరు శాసనముతో విరోదించుచున్నట్లు మేము కనుగొన్నాము. ఆమె/అతడు పిల్లలుగా ఒక వ్యక్తి కోరుటకు శాసనము అనుమతించును మరియు అట్లు, ఎ దశలోనైనా, మరియు అప్పీలుకోర్టులో కూడా కొరవచ్చును ఒక నేరము చేసినట్లు ఒక వ్యక్తి ఆరోపించబడినప్పుడు, సంఘము కాకుండా కోర్టు ముందు అట్టి వ్యక్తి ఆరోపిత నేరము చేసిన తేదీన పిల్ల వానిగా క్లెయిమ్ చేసినట్లయితే, మరియు అటువంటి వ్యక్తి యొక్క వయసు నిర్ణయించుటకు అవసరమై ఉందు, అటువంటి దర్యాప్తు తరువాత చెప్పబడిన క్లెయిమ్ నిజమేనని కనుగొన్నప్పుదు, అటువంటి కోర్టు సముచితమైన ఉత్తర్వులు జారీ చేయుట కొరకు, బాలికను సంబంధిత బోర్డుకు పంపవలెను మరియు అటువంటి బాలిక కేసుకు అన్వయించు చట్టము ప్రకారం శిక్షించవలేననునది, కాదనే లేనిది. శాసనము ఆవిధంగా వుండగా, ఆధారపడదగిన సాక్ష్య పత్రములు ప్రవేశ పెట్టిన వాటితో కలసిన ఇవ్వబడిన వాస్తవములు మరియు నివేదనలు పై, ఆరోపిత నేరము పాల్పడిన తేదీన, అప్పీలుదారు/ఏకైక నిందితురాలు

అ వ్యక్తి బాలిక/బాలిక అని మేము కనుగొనుచున్నాము.

11. పైన పేర్కొన్న నివేదిక దృష్ట్యా మెదక్ వద్ద గల ప్రాజ్ఞ VIII అదనపు సెషన్సు న్యాయాధికారి, ఎస్.సి.నెం.268/2014లో రికార్డు చేసిన దోషిత్వ నిర్ణయము మరియు అప్పీలుదారు/ఏకైక నిందితురాలుపై విధించిన శిక్షకు చట్టము దృష్టిలో ప్రభావము లేనిదిగా మేము నిర్ణయించుచున్నాము.

12. ఫలితంగా, దోషిత్వ నిర్ణయము మరియు ఐ.పి.సి. సెక్షన్ 302 శిక్షింపడదు నేరమునకు, మెదక్ వద్ద గలVIII అదనపు సెషన్సు న్యాయాధికారి, ఎస్.సి.నెం. 268/2014లో నిందితురాలు గగనం సమ్మక్క@సమ్మిపై విధించిన శిక్షలను మేము రద్దు చేయుచున్నాము మరియు అప్పీలుదారుని, అప్పీలు ఆ ప్రకారంగా అనుకూలంగా పరిష్కరించబడినది. జరిమానా సొమ్ము ముందే చెల్లించినట్లయితే వాపసు చేయవలెను పైన పేర్కొనబడిన, విచారణపై ముగింపులు క్రమంలో, మెదక్ జిల్లా కొరకు 2015, జువనైల్ జస్టిస్ (కేర్ మరియు ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్) చట్టం ఏర్పాటు చేయబడిన సంఘము సంక్షంలో ఆమెపై చట్ట ప్రకారం చర్యలు కొరకు మరియు ఆమెపైనున్న కేసును వర్తించు చట్టం ప్రకారం, దర్యాప్తు తరువాత, అనుగుణమైన ఉత్తర్వుల జారీ కొరకు అప్పీలుదారు/నిందుతురాలిని ప్రవేశపెట్టుటకు సరియైన చర్యలు వెంటనే చేపట్టవలెనని రాజ్యమును, మేము ఆదేశించుచున్నాము.

ఈ తుది ఉత్తర్వు దృష్ట్యా, ఇతర పిటిషన్లు ఏవైనా పెండింగులో ఉంటే అవి ముగించబడినవి.

న్యాయమూర్తి, సంజెయ్ కుమార్

న్యాయమూర్తి, ఎమ్.సీతారామమూర్

07-09-2016.